www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక



# కలెక్టర్ సార్..



# మా సమస్యను పరిష్కరించండి..



అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్.భరత్ -సెప్టెంబర్ 26:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలోని సాయి నగర్ కాలనీ రెండో వార్డులో సాయిరాం సినిమా థియేటర్ ముందు శేఖర రైస్ మిల్లు వెనుక వైపులా ఉన్నటువంటి ఉన్న ఇళ్ల మధ్యలో నెల రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి సాయిరాం కాలనీలోని పైనుంచి వస్తున్నా వరద నీరు ఇళ్ల మధ్యలో ,రోడ్డుపై నిలిచే చెరువు ల తలపిస్తుంది దీనివలన దోమల బెరద మరియు దుర్వాసన ఎర్రజల్లుతుంది దానివలన చుట్టుపక్కల ఉన్న ఇళ్లల్లోనే నివసించే ప్రజలకు టైఫాయిడ్ కామా విష జ్వరాలు రావడం జరుగుతుంది.ఈ విషయాన్ని అచ్చంపేట మున్సిపాలిటీ కమిషనర్, అదేవిధంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్యకు కాలనీవాసులు అనేకసార్లు తెలిపిన ఈ సమస్యకు పరిష్కారము దొరకటం లేదు అనగా పట్టించుకునే నాధుడే లేదు కావున ఈ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేపర్ ప్రకటన ద్వారా కోరుతున్న కాలనీవాసులు.



# నూతన ఎంఈఓకు
## ఎస్టీయూ నాయకుల సన్మానం

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 26:

మండల కేంద్రంలోని నూతన ఎంఈఓ (ఎఫ్ఏసి)బాధ్యతలు స్వీకరించిన మహంకాళి బుచ్చయ్యను గురువారం ఎంఆర్సి కార్యాలయంలో ఎస్టియూ మండల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎస్టీయూ తొర్రూరు మండల అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి మాట్లాడుతూ.. మండలంలోని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సహకరించడంతోపాటు విద్యా ప్రమాదంలో పెంపొందుకు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ఎస్పీ రావుల గిరిధర్ తండ్రికి
# ఘన నివాళులు

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తండ్రి నిరంజనాచారి ఈనెల 16న వయోభారంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ మేరకు గురువారం వారి స్వగ్రామమైన కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిరంజనాచారి దశదినకర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ కౌన్సిలర్ బ్రహ్మం చారి జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్ కాంగ్రెస్ నాయకులు



యాపర్ల రామ్ రెడ్డి టీచర్ యాదగిరి పెద్దమందడి ఎస్ఐ యుగంధర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఎస్సై నరేష్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ గిరిధర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.






# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది
- సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 26:**

సికింద్రాబాద్ జింఖాన మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో అండర్ 14-17 కోకో కబ్బడి క్రీడల టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ.. క్రీడలు అనేవి విద్యార్థిని విద్యార్థులకు చాలా అవసరం అని, క్రీడా పోటీలు పిల్లలలో ఉన్న నైపుణ్యాని బయటికి తీసుకువొస్తాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి స్పోర్ట్స్ కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందాని, దానికి ఉదాహరణ గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ లో 361 కోట్ల రూపాయలు క్రీడల కోసం కేటాయించడం జరిగింది. తల్లి తండ్రులు పిల్లలను కేవలం చదువులకే అంకితం చేస్తున్నారు. పిలల్లను ఆటలలో కూడా రాణింపజేస్తే ఉద్యోగం, ఉపాధి, వస్తాయి. వాళ్ల కుటుంబానికి కూడా గౌరవం వస్తుంది అన్నారు. మన ఇండియన్ క్రికెటర్ సిరాజ్ కి గ్రూప్ 1 ఉద్యోగం అలాగే నిఖత్ జరీన్ 600 గజాల ఇల్లు గ్రూప్ 1 ఉద్యోగం ప్రకటించారని గుర్తు చేశారు. సిరాజ్ చదివింది ఇంటర్ మీడియేట్ అయిన క్రీడలో రాణించాడు కబ్బాటే అయ్యనకు కాంగ్రెస్ ప్రభుత్వంక గ్రూప్ 1 ఉద్యోగం ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పార్లమెంట్ కి ఒక స్టేడియం పెట్టాలని ఆలోచిస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పోర్ట్స్ అంటే అమితమైన ఆసక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ డి.ఈ.ఒ చిరంజీవి, సికింద్రాబాద్ డి.ఈ.ఒ శ్రీధర్, రమేష్ గౌడ్, శ్రీదేవి, చంద్రకాంత్, కాంగ్రెస్ పార్టీ నేతలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు..

- తొర్రూరు తాహసిల్దార్ గడీల శ్రీనివాస్

**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 26:**

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు తప్పవని తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మంగళవారం అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారం మేరకు మడిపల్లి కాచికల్లు మధ్యలోని ఆకేరు వాగు దగ్గర తనిఖీలకు వెళ్లగా ఒక ట్రాక్టర్ పట్టుబడిందని ఆ ట్రాక్టర్ ను సీజ్ చేసి స్థానిక తొర్రూరు పోలీస్ స్టేషన్ లో ఉంచడం జరిగిందని అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు ట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇకపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లు సీజ్ చేయడంతో పాటు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం కూడా జరుగుతుందని అన్నారు.





## త్రాగునీరు శుద్ధికరణ యంత్రాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి -ఆర్ భరత్-సెప్టెంబర్ 26:**

అమ్రాబాద్ మండలం మణుగూరు గ్రామంలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహము,బాలికల ఆశ్రమ పాఠశాలలో స్వచ్ఛంద సంస్థ ప్లాంట్ ప్యూర్పికేషన్ వాటర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గిరిజన బాల బాలికల కోసం నేటి శుద్ధికరణ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగినది ఈ ప్లాంట్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా



హాజరైన స్థానిక ఎమ్మెల్యే నేటి శుద్ధీకరణ యంత్రాలను ప్రారంభించడం జరిగినది అదేవిధంగా విద్యార్థులకు వాటర్ బాటిల్ ను బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి ఫిరంగి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మూడవత్ రాములు తిరుపతమ్మ రాజకీయ నాయకులు పెద్దలు తదితరులు అందరూ పాల్గొనడం జరిగినది.



## ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం : సామెల్ కార్తీక్

**నేటి ఫోకస్ న్యూస్, శేరిలింగంపల్లి -(సెప్టెంబర్ 26):**

తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి, నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన 106 డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్ కార్యక్రమంలో యువజన, విద్యార్థి, అసెంబ్లీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దమందడి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సరస్వతి

**పెద్దమందడి, నేటి ఫోకస్ న్యూస్:**

పెద్దమందడి తహసిల్దార్ గా సరస్వతి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న చక్రపాణి నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై పెద్దమందడి తహసిల్దారుగా వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.



నేటి ఫోకస్ న్యూస్

శుక్రవారం 27, సెప్టెంబర్ 2024

## భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన

# వీర వనిత చాకలి ఐలమ్మ

- తెలంగాణ రజక వృత్తిదారులసంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య...
- గౌరవ అధ్యక్షులు నల్లగీ రామలింగం...
- సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుక..



**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 26**

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత.... చాకలి ఐలమ్మ అని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. గురువారం స్థానిక తాహసిల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నరసింగారావు మరియు ఎమ్మార్వో జి. శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి వేడుకను అధికారికంగా నిర్వహించారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, గౌరవ అధ్యక్షులు రామలింగంలు సంయుక్తంగా మాట్లాడుతూ...

వరంగల్ జిల్లా, రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో, 1895 సెప్టెంబర్ 26 ఓరుగంటి మల్లమ్మ, సాయిలు నాలుగవ సంతానంగా ఐలమ్మ జన్మించిందని, వీరిది వెనుకబడిన కుటుంబం కాబట్టి కులవృత్తి వీరికి జీవనాధారం అని పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో బాల్య వివాహం జరిగిందని వీరికి ఐదుగురు కుమారులు ఒక కుమార్తె సంతానం ఉండగా 1940 - 44 సంవత్సరాల మధ్య కాలంలో విస్నూర్ దేశ్ముఖ్ దొరల, రజాకార్ల అరాచకాలను సవాల్ చేసి వారికి ఎదురు తిరిగి ఎర్ర జెండా పట్టి, మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన వీరనారి చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడంపై గత ప్రభుత్వం 2022 సెప్టెంబర్ 22 న ఉత్తర్వులు జారీ చేసింది. ఇలా రాష్ట్ర ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వారసులు గ్రామాలలో వృత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి, పూట గడవని పరిస్థితుల్లో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రజక వృత్తిదారులను అన్ని విధాల ఆదుకోవాలని వారు ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల కార్యదర్శి నిమ్మల సోమయ్య, సంఘం మండల కార్యదర్శి పొడకంటి శేఖర్, సంఘం పట్టణ అధ్యక్షులు చింతల మధు, జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు,మచ్చ రవీందర్ ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బడికి తాళం..

### - పెండింగ్ బిల్లులు చెల్లించలేదని

**ఫోకస్ న్యూస్, సెప్టెంబర్ 26:**

నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్‌తో పాటు ప్రాథమిక పాఠశాలలో చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని పాఠశాలకు తాళం వేసిన ఘటన నెల్లికుదురు మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పాఠశాలల్లో చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ఎస్ఎంసి మాజీ చైర్మన్ బాధావత దినేష్ కోటగిరి కిరణ్ కుమార్ గౌడ్ లు గురువారం తాళం వేశారు. దీంతో సంబంధిత పాఠశాలల బాలబాలికలు, ఉపాధ్యాయులు గేటు బయటే నిలబడి ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా దినేష్, కిరణ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ. మనఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా. అప్పులు చేసి మరీ పాఠశాలల్లో అన్ని నిర్మాణ పనులు పూర్తి చేశామని, రెండు సంవత్సరాలు దాటినా ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోవడంతోనే.. విసిగిపోయిన తాను పాఠశాలకు తాళంవేసి నిరసన తెలుపుతున్నట్లు దినేష్, కిరణ్ కుమార్ గౌడ్‌లు చెప్పారు



# వీరనారి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 26:**

భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు.చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వీరనారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఆ నాటి పరిస్థితుల్లో అగ్రకులాలను ఎదిరించి భూమి నాది,పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని చెప్పారు.కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్ముఖ్, పోలీసు పటేళ్లను ఎదురించి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రం కోసం ఏళ్ల తరబడి కొనసాగిన తెలంగాణ పోరా టంలో చాకలి ఐలమ్మ పేరు వినని రోజు, ఉద్యమం లేదన్నారు. తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.తెలంగాణ పోరాట యోధులను రాష్ట్ర ప్రభుత్వం సమున్నత రీతిలో స్మరించుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కౌన్సిలర్ నర్కుటి గజానంద్, కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, కందాడి అచ్చిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు గుండాల నరసయ్య, గంజి దేవేందర్ రెడ్డి,రవీంద్ర చారి, బచ్చలి లక్ష్మణ్,దొంగరి శంకర్, బిజ్జాల అనిల్,ఎడ్ల వెంకటరెడ్డి,వెన్నం సోమిరెడ్డి,ఎర్ర వెంకటరెడ్డి,ఎర్ర మల్లారెడ్డి, బొలగాని శ్రీనివాస్,జలగం వెంకన్న,రాజేష్ యాదవ్,ముద్దసాని సురేష్,శీలం హరిత వీరమనేని రమేష్ రావు,చీదిరాల రవి, వెలుగు మహేశ్వరి,జాటోత్ మొగిలి,రమేష్ నాయక్,ఏనుగంటి రమేష్,ఎనగందుల శ్రీనివాస్,బుచ్చి రాములు,గూడేల్లి రామచంద్రయ్య,గుంజి నరసింహులు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మసిస్టులు వైద్యులకు మిత్రులు ప్రజల ఆరోగ్య సంరక్షకులు

### - చిధిరాల నవీన్ కుమార్ అధ్యక్షులు లయన్స్ క్లబ్ తొర్రూర్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 26:**

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో వైద్యులకు మిత్రులుగా ప్రజల ఆరోగ్య సంరక్షకులుగా మెడికల్ షాపులను నిర్వహిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫార్మసిస్టుగా సేవలందిస్తున్న లయన్ కోనే ప్రభాకర్, దామెర సురేష్, దామెర శ్రీదేవి, దారం కుమారస్వామి, మాదారపు వేణుగోపాల్, ముడుపు రవీందర్ రెడ్డి, లయన్ వేముల రమేష్, నాళ్ళ చందు పారుపల్లి పరమేశ్వర్ (ప్రభుత్వ ఫార్మసిస్ట్)లను లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మసిస్టులు ప్రజలకు వైద్యులకు అనుసంధానంగా వ్యవహ రిస్తూ నిత్యం ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం చేస్తున్న వారి సేవలు మరువ లేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులను సన్మానించిన వారిలో చిదిరాల నవీన్ కుమార్ తో పాటు ఙ%ణజూ% రేగూరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్, కోశాధికారి బోనగిరి శంకర్, వింజమూరి సుధాకర్ తదితరులు ఉన్నారు.






# వృద్ధాశ్రయంలో పళ్ళు పంపిణీ చేసిన మణిదీప్

**అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి-ఆర్ భరత్ సెప్టెంబర్ 26:**

అచ్చంపేట పట్టణంలోని ఉన్నటువంటి ఎస్ ఏ వి గుప్త వృద్ధాశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు పట్టణానికి చెందిన రవి సంధ్య కుమారుడైన మణిదీపు తన 11వ జయంతిని పురస్కరించుకొని అనవసరమైన ఖర్చు చేయకూడదని ఆలోచన తోటి వృద్ధులకు తన తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ తోటి పనులు కొనుక్కొని స్వయంగా వృద్ధాశ్రయానికి వెళ్లి పండ్లు పంపిణీ చేయడం జరిగినది.

# దొరభూములను పేదలకు పంచిన వీరవనిత చాకలి ఐలమ్మ

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 26:**

ఉద్యమ స్ఫూర్తిగా నిలిచినా ధీరవనిత చాకలి ఐలమ్మ పేరును సీఎం రేవంత్ రెడ్డి కోఠీ లోని మహిళా విద్యాలయానికి పెట్టారని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ మాడ్ ఫోర్డ్ దోభీఘాట్ వద్ద రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె చేసిన పోరాట ఉద్యమ విశేషాలను తెలిపారు. ఉద్యమ స్ఫూర్తిగా నిలిచినా చాకలి ఐలమ్మ తన లాంటి రాజకీయ నాయకుల పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. దొరలు పలు రకలుగా ఇబ్బందులు పెట్టినా ధైర్య సాహసాలతో అప్పటి ఆంధ్ర మహాసభ నాయకులతో కలిసి దొరభూములను పేదలకు పంచిపెట్టిన వీరవనిత ఐలమ్మ అని శ్రీ గణేష్ అన్నారు.